విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

9-2-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 159

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# మునిసిపోల్స్‌లో జాతిపిత రగడ

## కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారంటూ రేవంత్ ఫైర్

## అవినీతి, దోపిడీలు చేసేవారు.. అంటూ తిట్ల దండకం


తెలంగాణలో మునిసిపల్ ఎన్నికల వేళ.. కొత్త వివాదం రాజుకుంది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ను ఆ పార్టీ శ్రేణులు 'తెలంగాణ జాతిపిత' అంటూ సంబోధించడాన్ని తప్పుబడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. అవినీతికి పాల్పడేవారు, కుటుంబం కోసం దోపిడీ చేసేవారు జాతిపిత ఎలా అవుతారంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించడం, మరో అడుగు ముందుకు వేసి 'నువ్వు ఏ జాతికి పిత అవుతావు?' అంటూ వ్యాఖ్యానించడం వివాదానికి దారితీశాయి.

2లో

మంది ఫోన్లు వినేవారిని ఏమనాలంటూ దూషణలు

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు ఆగ్రహం

పుర పోరు ప్రచారంలో మరింత వేడెక్కిన రాజకీయం



**తెలంగాణ బ్యూరో ప్రభాత సూర్య**

ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా.. గత కొద్దికాలంగా మాత్రం ఇవి హద్దులు దాటి వివాదాస్పదమవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల్లో ఇదే ధోరణి కొనసాగింది. ఇప్పుడు మునిసిపల్ ఎన్నికల్లోనూ మరోసారి పునరావృతమవుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు



## అక్రమ సంబంధం తెచ్చిన ముప్పు..



2లో

కామంతో అన్నీ మూసుకుపోయి..నిండు ప్రాణాన్ని బలిగొన్న ఉపాధ్యాయుడి ప్రలోభం

రోడ్డుపై బైటాయించి బంధువుల ధర్నా.

**మర్రిగూడ ప్రభాత సూర్య :-** విద్యాబుద్ధులు నేర్పి సమాజాన్ని సంస్కరించాల్సిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కామవాంఛతో ఒక పచ్చని సంసారంలో చిచ్చుపెట్టాడు. ఆ అక్రమ సంబంధం చివరకు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోవడమే కాకుండా, ఇద్దరు చిన్నారులను అనాథలను చేసింది.

- మిగతా 2వ పేజీలో

హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్

## ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

'ఓటుకు నోటు' కేసు ఆధారాలు కాలిపోయాయన్నది అసత్యం

సాక్ష్యాలన్నీ 2021లోనే కోర్టుకు ఇచ్చామన్న డైరెక్టర్ శిఖా గోయల్

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన మెటీరియల్స్ కూడా సురక్షితం

కొన్ని డాక్యుమెంట్లు మాత్రమే కాలిపోయాయని, డేటాకు నష్టం లేదని స్పష్టీకరణ

## సులభంగా సరకుల కొనుగోలు

అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో సాకారం

పీయూష్ గోయల్ వ్యాఖ్య



న్యూఢిల్లీ: సుంకాల గుదిబండ నెత్తి నుంచి పక్కకు పడిపోవడంతో ఇకపై నిరభ్యంతరంగా అమెరికా వస్తూత్పత్తులను

## కమ్యూనిజం నుంచి విముక్తి పొందాలి

ఆ సిద్ధాంతం ఉన్న చోట అభివృద్ధి నిల్

హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు

## సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు

చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం ఎవరూ లేరన్న కేటీఆర్

బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపణ

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

2లో



## రేపు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం

స్వర్ణాంధ్ర 2047 విజన్, 10 సూత్రాల అమలుపై ప్రధానంగా సమీక్ష

ఆదాయార్జన శాఖలు, కేంద్ర పథకాల పురోగతిపై చర్చ

వర్చువల్ విధానంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు

2026-27 ఆర్థిక సంవత్సర లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం

రాష్ట్ర పాలన, అభివృద్ధి లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం

## కీలక రంగాల్లో పరస్పర సహకారం



భారత్, మలేషియా నిర్ణయం

ద్వైపాక్షిక, వాణిజ్య బంధాలు బలోపేతం

11 ఒప్పందాలపై ఇరుదేశాల సంతకాలు

ప్రధానులు మోదీ, ఇబ్రహీం విస్తృత చర్చలు

ఉగ్రవాదంపై రాజీపడేదే లేదని అధినేతల ఉమ్మడి ప్రకటన

2లో

కౌలాలంపూర్: ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, మలేషియా తీర్మానించుకున్నాయి.




## హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో, గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు', 'ఫోన్ ట్యాపింగ్' కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో, కొన్ని మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ తీవ్రంగా ఖండించారు. కీలక కేసులకు సంబంధించిన ఆధారాలన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి డేటా నష్టం జరగలేదని ఆమె స్పష్టం చేశారు. శనివారం ఉదయం 10:08 గంటల సమయంలో ల్యాబ్ కార్యాలయంలోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు చెలరేగాయి. అక్కడి సిబ్బంది గమనించి వెంటనే అప్రమత్తమైనప్పటికీ, మంటలు వేగంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా కేంద్రానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్ ఫైళ్లు మాత్రమే దగ్ధమయ్యాయని, వాటిని కూడా రికవరీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని శిఖా గోయల్ వివరించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ముఖ్యంగా, తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన 2015 నాటి 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమె తేల్చిచెప్పారు. ఆ కేసుకు సంబంధించిన 16 మెటీరియల్ ఆబ్జెక్టులను 2015లోనే స్వీకరించి, పరీక్షించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి సమర్పించామని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ఎఫ్ఎస్ఎల్‌లో లేదని ఆమె తెలిపారు. అదేవిధంగా, ఇటీవలి ఫోన్ ట్యాపింగ్ కేసుకు (పంజాగుట్ట పీఎస్ క్రైమ్ నెం. 243/2024) సంబంధించి మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య అందిన 132 మెటీరియల్ ఆబ్జెక్టులను పూర్తిగా పరిశీలించామని, వాటన్నింటినీ సురక్షితంగా వెలికితీశామని గోయల్ చెప్పారు. వాటి నివేదికలు ఇప్పటికే కొన్ని కోర్టుకు సమర్పించగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయని అన్నారు.

## కమ్యూనిజం నుంచి విముక్తి పొందాలి

రాయ్‌పూర్: కమ్యూనిస్ట్ సిద్ధాంతంపై హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సిద్ధాంతం వినాశకరమైందంటూ మండిపడ్డారు. కమ్యూనిజం ఉన్న చోట అభివృద్ధి మచ్చుకైనా కనిపించదన్నారు. అందుకే, ఆ భావజాలం నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడాలని కోరారు. వామపక్ష తీవ్రవాదంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో కమ్యూనిస్ట్ భావజాలం మనజాలదు. పశ్చిమబెంగాల్, త్రిపురల్లో కమ్యూనిస్టుల పాలన ముగిసింది. కేరళలో వారి ప్రభుత్వం చివరి ఊపిరి పీలుస్తోంది" అన్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని శాంతి భద్రతల సమస్యగానో, అభివృద్ధి లోపంగానో చూడరాదని షా చెప్పారు.

# మునిసిపోల్స్‌లో జాతిపిత రగడ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారం ఇరు పక్షాల మధ్య రాజకీయాన్ని వేడెక్కించిన విషయం తెలిసిందే. ఇక, తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇరు పార్టీల్లోనూ మం టలు పుట్టించాయి. ఇటీవల రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ అవార్డును జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ప్రదానం చేసినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ పరోక్షంగా బీఆర్ఎస్ అధినే త, మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కొంత మంది ఈ మధ్య కాలంలో –జాతిపిత అంటూ వాళ్లకు వాళ్లే టైటిల్ ఇచ్చేసుకుంటున్నారు-- అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. తమకు తామే ఉద్యమకారులమని కూడా చెప్పుకొంటున్నారని విమర్శించారు. కానీ, ప్రొఫెసర్ జయశంకర్ ను, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీని మరిచిపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

**హరీశ్ రావు స్పందనతో..**

కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు బీఆర్ ఎస్–కాంగ్రెస్ పార్టీల మధ్య చిచ్చుకు కారణమయ్యాయి. రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నిమిషాల వ్యవధిలోనే స్పందించారు. -- హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకుకొని వచ్చినా ముఖ్యమ ంత్రి తన గుణం మాత్రం మార్చుకోలేక పోయారు--



అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మరోసారి తన అజీర్తిని, అక్కసును వెళ్లగక్కారని మండిపడ్డారు. అంతేకాదు .. విద్వేష పూరిత ప్రసంగాల కోసం పుస్తకాలు చదవాల్సిన అవసరం లేదని, రేవంత్ ప్రసంగాలు వింటే సరిపోతుందని అన్నారు. ఉద్యమకారుల గురించి రేవంత్‌కు మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణకు కేసీఆరే జాతిపిత అని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యం గురించి, నీతుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. అయితే హరీశ్ రావు స్పందన ఈ వివాదం ముగుస్తుందని భావిస్తే.. మరింత పెద్దదైంది. సీఎం రేవంత్ రెడ్డి మరో కార్యక్రమంలో ఈ అంశాన్ని మళ్లీ లేవనెత్తారు. పరోక్షంగా ఫోన్ ట్యాపింగ్ కేసును ప్రస్తావిస్తూ.. 'మంది ఫోన్లు వినేవాడు మనిషేనా? నువ్వు జాతిపితవా? ఏ జాతికి పితవు?' అంటూ కేసీఆర్ సామాజికవర్గానికి చెందిన కొందరు నేతల పేర్లు చెబుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు మరింత దుమారం రేపాయి. రేవంత్ రెడ్డి కులాల ప్రస్తావన తెస్తూ ఘర్షణలకు ప్రోత్సహిస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి.

### జాతిపిత ఎవరో తేల్చాల్సింది వారే..

వాస్తవానికి కేసీఆర్‌ను జాతిపిత అంటూ బీఆర్ఎస్ నాయకులు తరచుగా ప్రస్తావిస్తున్నారు. ఈ విషయంపైనే ఇటీవల కొందరు 'జాతిపిత వంటి కేసీఆర్‌ను కూడా విచారిస్తారా?' అని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. ఈ వ్యాఖ్యలనే రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. వాస్తవానికి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన నేతగా కేసీఆర్‌కు ప్రజల్లో గొప్ప గౌరవం ఉంది. అయితే.. అదే సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ లాంటివారి కృషి కూడా మరువలేనిది. ఈ నేపథ్యంలో తెలంగాణ జాతిపిత ఎవరన్నది తేల్చాల్సింది ప్రజలేనని, రాజకీయ పార్టీలు కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అక్రమ సంబంధం తెచ్చిన ముప్పు..

నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలంలోని, వెంకెపల్లి తండాలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన, ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకెపల్లి తండాకు చెందిన జటావత్ బాలాజీ (35), రజిత దంపతులకు కుమార్తె దీక్ష, కుమారుడు చరణ్ ఉన్నారు. బాలాజీ కష్టపడి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే, అదే గ్రామానికి చెందిన హతిరామ్, రజితకు వరుసకు మరిది అవుతాడు. హతిరామ్ రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని, చుక్కగుట్ట తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.. హతిరామ్, రజితల మధ్య ఏర్పడిన పరిచయం, కాలక్రమేణా వివాహేతర సంబంధానికి దారితీసింది.. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, విద్యార్థులకు మార్గదర్శిగా ఉండాల్సిన హతిరామ్, పరాయి స్త్రీ మోహంలో పడి, బాలాజీ సంసారాన్ని కూల్చేందుకు సిద్ధమయ్యాడు.

**కళ్లెదుటే ద్రోహం.. తట్టుకోలేక ఆత్మహత్య**

గత కొంతకాలంగా వీరి వ్యవహారంపై అనుమానం ఉన్న బాలాజీ, ఇటీవల తన భార్య రజిత హతిరామ్‌తో కలిసి ఉండటాన్ని ప్రత్యక్షంగా చూశాడు. ప్రాణంగా నమ్ముకున్న భార్య, తమ్ముడిలా భావించిన వ్యక్తి కలిసి, చేసిన ద్రోహాన్ని బాలాజీ భరించలేకపోయాడు. తీవ్రంగా మనస్తాపానికి గురైన బాలాజీ, చావడమే శరణ్యమని భావించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో



ఉరివేసుకున్నాడు.

**కలచివేసిన సెల్ఫీ వీడియో**

ఆత్మహత్యకు ముందు బాలాజీ తీసుకున్న సెల్ఫీ వీడియో, ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో తన చావుకు భార్య రజిత, ఉపాధ్యాయుడు హతిరామ్ కారణమని..!? వారు తనను మానసికంగా కృంగదీశారని ఆవేదన వ్యక్తం చేశాడని తెలుస్తుంది..!? తన పిల్లల భవిష్యత్తు ఏమౌతుందోనని కన్నీరు పెట్టుకున్న, దృశ్యాలు చూసిన వారిని కలిచివేస్తున్నాయి. ?బాలాజీ ఉరివేసుకోవడం గమనించిన స్థానికులు, వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బాలాజీ కన్నుమూశాడు.

**న్యాయం చెయ్యాలంటూ ధర్నా**

బాలాజీ మరణవార్త తెలియగానే, వెంకెపల్లి తండాలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. నిందితుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హతిరామ్, దానికి కారణమైన రజితపై కఠిన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మర్రిగూడ నుండి మాల్ కి వెళ్లే పోలీస్ స్టేషన్ ముందు ఉన్న, రహదారిపై బైటాయించడంతో వాహనాల రాకపోకలు కాసేపు నిలిచిపోయాయి. నిందితుడైన ఉపాధ్యాయుడిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని, అతడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ?అప్పటి వరకు మృతదేహాన్ని తీసుకునేదే లేదంటూ, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలాజీ మృత దేహాన్ని ఉంచారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి, నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.

**భాద్యులను కఠినంగా శిక్షించాలి..**

ఒక ప్రభుత్వ ఉద్యోగి, అందులోనూ ఉపాధ్యా యుడు, ఇలాంటి నీచమైన చర్యకు పాల్పడటం పట్ల మేధావులు, స్థానికులు మండిపడుతున్నారు. విద్యా వ్యవస్థకే కళంకం తెచ్చిన ఇలాంటి వారిని, సమాజం నుంచి వెలివేయాలని కోరుతున్నారు. తండ్రి మరణించి, తల్లి వివాదంలో చిక్కుకోవడంతో, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ ఇద్దరు చిన్నారులను చూసి గ్రామస్థులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులకు శిక్షపడేలా చూస్తామని స్థానిక పోలీసులు స్పష్టం చేశారు. ఇంకా ఏమీ జరగనుందో చూడాల్సి ఉంది..

## సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు

రేవంత్ రెడ్డి అంత చెత్త, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. "ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు" అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలన్న ఆలోచనే రేవంత్ రెడ్డికి ఉందని ఆరోపించారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## రేపు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం

ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. సచివాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఈ సుదీర్ఘ సమీక్ష జరగనుంది. ఈ సమావేశానికి మంత్రులు, ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు హాజరుకానుండగా, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ విధానంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రధానంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు, పాలనలో పారదర్శకత, సామర్థ్యం పెంచేందుకు రూపొందించిన పది సూత్రాల అమలు పురోగతిపై చర్చించనున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) వృద్ధి రేటును పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ఆదాయాన్ని ఆర్జించే శాఖల పనితీరు, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో సమీక్ష జరగనుంది. రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడులు, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిని సీఎం విశ్లేషించనున్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా అవేర్, డేటా లేక్ వంటి వ్యవస్థల వినియోగం, పాలనలో కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్, ఇతర ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవడంపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు.

## సులభంగా సరకుల కొనుగోలు

కొనుగోలుచేయొచ్చని, వాటిని ఏకంగా 500 బిలియన్ డాలర్ల స్థాయికి పెంచుకోవచ్చని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం తొలి దశలో భాగంగా ఫ్రేమ్‌వర్క్‌పై శనివారం ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరిన నేపథ్యంలో గోయల్ ఆదివారం 'పీటీఐ' వార్తాసంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. "సుంకాలు భారీగా దిగొచ్చి?చన నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులను పెద్దమొత్తంలో కొనుగోలుచేయడం పెద్ద విషయమేమీ కాదు. రాబోయే సంవత్సరాల్లో 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలిన ఆశపడుతున్న భారత్‌కు కేవలం 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులు పెద్ద సమస్యే కాదు. ముడి చమురు, ద్రవరూప సహజ వాయువు తదితరాలకుతోడు ఒక్క వైమానికరంగం నుంచే 100 బిలియన్ డాలర్ల స్థాయిలో దిగుమతులు అవసరం రావొచ్చు"అని అన్నారు.

### కీలక రంగాల్లో పరస్పర సహకారం

వాణిజ్యంలో అత్యధిక ప్రాధాన్య రంగాలతోపాటు పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, తయారీ, సెమీకండక్టర్ల రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని, ప్రగతి బాటలో కలిసి నడవాలని నిర్ణయించాయి. ఇండో--పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం భారత్, మలేషియా కట్టుబడి ఉన్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన ఆదివారం మలేషియా పరిపాలనా రాజధాని అయిన పుత్రజయలో మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా భారత్, మలేషియా మధ్య 11 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

# మున్సిపల్ ఎన్నికల వేళ... టీఆర్ఆర్ఎస్ రజక గర్జన

## గెలుపే మన లక్ష్యం! - గోపి రజక



**కల్వకుర్తి, ఫిబ్రవరి 08( ప్రభాత సూర్య):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోరు మొదలైంది. ఇది మన ఉనికిని చాటుకోవాల్సిన సమయం. మన రజక బిడ్డలను శాసన కర్తలుగా చూసుకోవాలనే సంకల్పంతో, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీలో రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ భోజరాజు ప్రశాంత్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లో పోటీ చేస్తున్న మన రజక అభ్యర్థులకు కుల బాంధవులందరూ అండగా నిలబడాలి. మన ఐక్యతే మన బలం! కేవలం మన ఓటు వేయడమే కాదు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మద్దతును కూడా కూడగట్టి, మన వారిని కౌన్సిలర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ భోజరాజు ప్రశాంత్ చెప్పినట్లుగా, ప్రచారంలో చురుగ్గా పాల్గొందాం. మన అభ్యర్థుల గెలుపు మన జాతి గౌరవాన్ని పెంచుతుంది. బీసీల రాజ్యాధికారం కోసం, రజకుల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని మన రజక నాయకులు పిలుపునిచ్చారు.

**మన ఓటు - మన అభ్యర్థికి!**

మన గెలుపు - మన జాతికి గర్వకారణం! రజక ఐక్యత వర్ధిల్లాలి! కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంకరి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి జాజిమోగ్గ రాములు ,బొడ్డుపల్లి శ్రీకర్ , సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ కంప్రెషర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కుంచం రాజు నియామకం

**తుర్కయంజాల్,జనవరి 08, ప్రభాత సూర్య:** ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ ఇందిరమ్మ కాలనీ లో తుర్కయంజాల్ వడ్డెర సంఘం అధ్యక్షుడు నర్రా పాండు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ కంప్రెషర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కంప్రెషర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కుంచం రాజు నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య మాట్లాడుతూ తుర్కయంజాల్ వడ్డెర సంఘం అభివృద్ధి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల శేఖర్, ఇరగదీన్ల మహేష్, బోదాసు వెంకటయ్య, పల్లపు చంద్రయ్య, గుర్రం వెంకటయ్య, ఓర్సు కృష్ణ, గుర్రం యాదయ్య, రాంబాబు, వెంకటేశు, శ్రీకాంత్, నర్రాశ్రీధర్, రమేష్, శ్రీహరి, ఇరగ దిండ్ల, హరీష్, తిరుపతయ్య, బోదాసు విజయ్, అభి, బొంద నరసింహ, బొంత నరేష్, వేముల విజయ్, ఓర్సు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కలపల్లి మల్లన్న స్వామి వారకి ప్రత్యేక పూజలు





**తుర్కపల్లి ఫిబ్రవరి 08 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో,ఈ రోజు ఉదయం గణపతి పూజ,మల్లన్న స్వామి వారినికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.(అర్చకులు)గుడి పంతులు,తుర్కపల్లి వాసులు అయిన తిప్పారం బ్రహ్మచారి స్వామి వారికి గత ఏడు సంవత్సరాలుగా,స్వామివారికి సేవ చేస్తూ ప్రజల ఆదరణ పొందారు. స్వామి వారి జాతర మూడు రోజులు ఘనంగా ప్రతి సంవత్సరం శివరాత్రికి వారం రోజుల ముందు జరిగే బ్రహ్మోత్సవానికి జనాలు భారీగా తరలివస్తారు.మొదటి రోజు గణపతి పూజ,రెండవ రోజున స్వామివారి కళ్యాణం,అగ్ని గుండాలు తొక్కడం,బండ్లు భోనాలు చేయడం,స్వామివారి చరిత్ర భాగవతం,మూడవరోజు ఎల్లమ్మ కళ్యాణం జరిపిస్తారు ఈ మూడు రోజులు జరిగే జాతర ప్రజలు రంగరంగ వైభవంగా జరుపుకుంటారు భక్తులు మొక్కులు తీర్చుకుంటారు కాబట్టి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

# రెండు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ....

**ఆలేరు ఫిబ్రవరి 8 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని 4, 6, 8వ వార్డుల్లో, అలాగే ఆలేరు పట్టణంలోని గౌడ సంఘ భవనం, బస్ స్టాండ్ పరిసరాల్లో, రైల్వే గేటు చౌరస్తా వద్ద భారీ జనసంద్రం మధ్య కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మరియు యాదగిరిగుట్ట పట్టణాల్లోని మున్సిపల్ వార్డుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలలోకి వెళ్తే ప్రతి ఒక్కరూ ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని అందుకే మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికే యాదిగిరిగుట్టలో ఒక వార్డు కౌన్సిలర్ ని ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందని, ఆ ఒక్క సీటే కాకుండా అన్ని సీట్లకు సంబంధించిన బి ఆర్ ఎస్ అభ్యర్థులు మాతో టచ్ లో ఉన్నారని బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రజలల్లో ప్రభుత్వానికి,మాకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక అనేక రకాల ఆరోపణలు చేస్తున్నారని.. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. మహేందర్ రెడ్డి దొర అహంకారంతో మాట్లాడుతున్నారని మీకు పుట్టగతులు లేవని అన్నారు. మీకు ప్రజల్లో ఆదరణ ఉంటే ఎమ్మెల్యేలు,ఎంపీలు ఎమ్మెల్సీలు ,స్థానిక సంస్థల, ఎన్నికలలో, ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు రాబోయే రోజులలో మీకు గోరికట్టబోతున్నారని అన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీకి కంకణం కడుతున్నారని తెలిపారు. మీరు బిజెపి తో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని, మేము సేవలు చేసి ప్రజాపాలన అందిస్తూ ప్రజలను ఓట్లను అడుగుతున్నామని అన్నారు. గతంలో మేము ప్రజా ఆశీర్వాదంతో గెలిచిన ఎక్స్ అఫీషియో ఓట్లతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోని ప్రజాస్వామ్యాన్ని కూని చేసారని ఆరోపించారు. మరోసారి బీసీ బిడ్డనైన నాపై అనేకమైన ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు...

# గొల్లగూడెం జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సుర్వి రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 08( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోగల గొల్లగూడెం గ్రామంలోని గుట్ట మీద వెలసిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అనాది కాలంగా ప్రతియేటా మహాశివరాత్రి పర్వదినం రోజున ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అట్టి కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను ఆలయ కమిటీ వారు విడుదల చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలోని గొల్లగూడెం గుట్టమీద ఉన్న బ్రహ్మసూత్ర శివలింగం ఎంతో మహిమగల శివలింగమని, ఒక భక్తుడు సాధారణ శివలింగాన్ని 1000 సార్లు దర్శించుకుంటే ఎంత పుణ్యం వస్తుందో గొల్లగూడెం గుట్ట మీద ఉన్న శివాలయంలోని బ్రహ్మసూత్ర శివలింగాన్ని ఒక్కసారి దర్శనం చేసుకుంటే అంత పుణ్యం లభిస్తుందని సుర్వి రాజు గౌడ్ భక్తులకు తెలియజేశారు.ఎన్నో ఏళ్లుగా మహాశివరాత్రి పర్వదినాన ఇక్కడ కళ్యాణం ఈ ఆలయ కమిటీ వారిచే అంగరంగ వైభవంగా జరిపించడం అనేది ఆనవాయితీగా వస్తుంది,భవిష్యత్తులో ఈ ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈసారి మహాశివరాత్రి పర్వదినం రోజు అనగా ఈనెల 15వ తారీకు రాత్రి 9:00 గంటలకు జరగబోయే కళ్యాణ మహోత్సవానికి అల్లందేవిచెర్వు, నాగంవారిగూడెం,గొల్లగూడెం గ్రామాలతో పాటుగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గోధుమ గడ్డ జంగారెడ్డి, సామ వెంకట్ రెడ్డి ముక్కర్ల స్వామి యాదవ్,సుర్వి నరేష్ గౌడ్,సామ రఘుమారెడ్డి,పాటి రుక్మారెడ్డి,సురుగూరి అంజిరెడ్డి, సురుగూరి మల్లారెడ్డి, సుర్వి లింగస్వామి గౌడ్,పాటి నర్సిరెడ్డి, గుండు జంగయ్య గౌడ్,గోధుమగడ్డ లింగారెడ్డి,గోధుమగడ్డ రాంరెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్ గోధుమగడ్డ జనార్దన్ రెడ్డి,గోధుమగడ్డ యాదిరెడ్డి, సురుగూరి జంగారెడ్డి, గోధుమగడ్డ మారారెడ్డి, గోధుమగడ్డ జంగారెడ్డి,గోధుమగడ్డ రంజిత్ రెడ్డి, గోధుమగడ్డ,మోహన్ రెడ్డి అంతటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో

# బీజేపీ దూకుడు

## 9వ వార్డులో ముందంజలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గంజి దుర్గా వెంకటేశం






**నల్గొండ జిల్లా, సూర్య ప్రతినిధి :** చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠగా కొనసాగుతున్న వేళ, 9వ వార్డు నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న గంజి దుర్గా వెంకటేశం ప్రచారంలో వేగం పెంచారు. ఆదివారం రోజున ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, ఇంటింటా తిరిగి ఓటర్లను కలిశారు.తొమ్మిదవ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అంశాలపై తన కార్యాచరణను వివరించి ఓటును అభ్యర్థిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మున్సిపాలిటీలకు అందుతున్న నిధులు, వాటితో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు.ఈ ప్రచారానికి డివిజన్ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో, గంజి దుర్గా వెంకటేశం విజయం దాదాపు ఖాయమన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అధికార, ప్రతిపక్ష అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందువరుసలో ఉన్న ఆయనకు వార్డు ప్రజల మద్దతు బలంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 9వ వార్డులో గంజి దుర్గా వెంకటేశం గెలుపు ఖాయమన్న చర్చ జోరుగా సాగుతోంది.





# కోతుల పట్టింపునకు గోగికర్ శ్రీను అరటిపండ్ల సహాయం

**తుర్కపల్లి ఫిబ్రవరి 8 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండల కేంద్రంలో గతకొన్ని రోజులుగా ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి సహకారంతో కోతుల సమస్యను పరిష్కరించే క్రమంలో తనవంతు సహాయంగా గ్రామానికి చెందిన బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్, గోగికర్ శ్రీను అరటి పండ్లను అందచేసి కోతుల సమస్య పరిష్కారానికి కృషిచేశాడు. ప్రతి రోజు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని,కోతులు పట్టేవారికి ప్రతి ఒక్కరు సహకరించాలని,త్వరలో కోతుల సమస్య పరిష్కారం అవుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ పాలకవర్గానికి అరటిపండ్లు అందచేసి తన సహకారాన్ని అందచేసిన శ్రీను ను సర్పంచ్ సోమల వెంకటేశం, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు అభినందించారు.



## ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటా

### ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 08( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన పగిల్ల చంద్రయ్య నేడు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు అందజేయడం జరిగింది , ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ చేసిన మానవతా సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్, గుండె మల్లేష్ యాదవ్ ,కట్కూరి వెంకటేష్ ,నందగిరి జగత్ ,పగిల్ల యాదయ్య, నరసింహ ,జంగయ్య సురేష్ ,సిలివేరు శివ, ఈఎల్వి టిమ్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ తెచ్చింది నేనే

### పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ తెచ్చింది నేనేనని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు.మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం మేము చేస్తున్నామని చెప్పుకుంటున్న నేతలకు నేను సవాలు విసురుతున్నాను. దీనికి సంబంధించి జీవో మీరు తెచ్చారో లేక నేను తెచ్చానో నిరూపించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిన్న ఏదులాపురం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప 2వ వార్డులో సీపీఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లపు సంధ్య గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గా ఒక్క అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా

### ఏదులాపురం 29వ వార్డు బిజెపి అభ్యర్థి షాబాద్ మమత మహేంద్ర రెడ్డి



**ఖమ్మం (ప్రభాత సూర్య ప్రతినిధి):** ఏదులాపురం 29 వార్డులో తనకు కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే వార్డ్ ని తీర్చిదిద్దుతానని బిజెపి పార్టీ అభ్యర్థి షాబాద్ మమత మహేంద్ర రెడ్డి అన్నారు. తనకు ఒక ఛాన్స్ ఇవ్వాలని వార్డులో ప్రజలతో మమేకమవుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తనలాంటి యువతను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బిజెపి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



# ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా





**భూధాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 08( ప్రభాత సూర్య ):** నిరంతరం ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారంకై ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్న పోచంపల్లి 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపుని చ్చారు. ఆదివారం పోచంపల్లి పట్టణంలోని 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి తో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజల ఓట్లు పొందడానికి అనేక వాగ్దానాలు ఇవ్వడం ఓట్లు పొంది గెలిచిన తర్వాత వాటిని అమలు చేసే కాడ మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బిజెపి ఏడాదికి కొటీ ఉద్యోగాలని చెప్పి మాట తప్పిందని, స్వదేశీ జపంతో విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు ఈ దేశాన్ని దోచి పెడుతుంది విమర్శించారు. ప్రజలపై భారాలను మోపుతూ ప్రజల బతుకులను ఆగమాగం చేసిందని అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి చెప్పి అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పేదలకు సంబంధించిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయక మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ ఏమో పదేళ్ల పాలనలో ప్రజల సంక్షేమం, పట్టణాల అభివృద్ధిని మరిచి పాలన చేయడం వల్లనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రజలను మోసం చేస్తున్నా ఈ పార్టీలను ఓడించాలని కోరారు. ప్రజల సమస్యలే తమ ఎజెండగా భావించి నిరంతరం కార్మికుల, కర్షకుల , వ్యవసాయ కూలీల, వృత్తిదారుల, మహిళల, విద్యార్థుల , యువజనుల, సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీని, పార్టీ తరపున పోటీ చేస్తున్న వడ్డేపల్లి యాదగిరిని ప్రజలు ఆదరించి గెలిపించాలని నర్సింహ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి , కోట రామచంద్రారెడ్డి , సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు , ప్రసాదం విష్ణు , గూడూరు బుచ్చిరెడ్డి , పట్టణ, మండల కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య , పొన్నమోని కృష్ణ , పత్తి బిక్షపతి , నాయకులు పోతగల్ల రామచంద్రం , గుర్ర బాలయ్య , నల్లగారి నర్సింహ, బడుగు రాజన్ బాబు , చందుపట్ల శ్రీను , నల్ల మల్లేష్ , రేపాక నవీన్ , రేపాక మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువలో దూసుకుపోయిన కారు దంపతులు మృతి





**మిర్యాలగూడ ఫిబ్రవరి 8:- (ప్రభాత సూర్య) :** మృత్యువు నుంచి ఒకసారి తప్పించుకున్నారు కానీ రెండోసారి తప్పించుకోలేకపోయా రు. విషాద ఘటన నిడమనూరు మండలంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురారం మండలం కంపసారం గ్రామానికి చెందిన తల్లం పుల్లయ్య, పద్మ దంపతులు శనివారం రాత్రి కారులో స్వగ్రామానికి వెళుతుండగా కారు అదుపుతప్పి ఎడమ కాలువలో పడి ఇద్దరు మృతి చెందారు. నిడమనూరు మండలం మండలం కంప సాగర్ గ్రామానికి చెందిన దంపతులు గత నెల లో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా వెంకటాద్రిపాలెం గ్రామం రోడ్డుపై మంచు కురుస్తున్న సమయంలో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో భార్యాభర్తలకు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మిర్యాల గూడ ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయి శనివారం స్వగ్రామానికి సాయంత్రం తిరుగు ప్రయాణమై కారులో బయలుదేరి వెళుతుండగా ముకుందాపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ లో అదుపుతప్పి దూసుకుపోయింది. ప్రమాదవశాత్తు జరిగిన సంఘట నలో దంపతులిద్దరూ దుర్మరణం పాలయ్యారు. డ్రైవర్ బయటపడినట్లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలిసింది కంపసాగర్ గ్రామం రోదనలతో వెల్లువెత్తు తుంది. మిర్యాలగూడలో కూడా వీరికి సంబంధించిన బంధువులు ఆప్తులు ఉండటంతో వారి బాధ వర్ణించడానికి కూడా వీలు లేకుండా ఉంది. మృతులు తల్లం పుల్లయ్య, పద్మలకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఒక కుమారుడు మిర్యాలగూ డలోనే ఉంటూ మరో కుమారుడు అమెరికాలో ఉంటున్నట్లు తెలిసింది. ఆర్యవైశ్యుల్లో ఆదర్శ దంపతులైన వీరి మరణం తీరని లోటని వీరి మరణం ఆర్యవైశ్యుల అందరిని దిగ్భ్రాంతికి గురి చేసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి మిర్యాలగూడ డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు చేరుకొని వివరాలు తెలుసుకున్నారు.

## ఖమ్మంలో ఓ ప్రియా వివాహ బ్రిడల్ షో కి విశేష స్పందన

**ఖమ్మం (సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరం గ్రాండ్ గాయత్రి హోటల్లో జరుగుతున్న ఓ ప్రియా వివాహ బ్రైడల్ షోకు విశేష స్పందన లభిస్తుంది. మహిళలను ఆకట్టుకునే వివిధ రకాల ఆభరణాలు అందుబాటులో ఉండటంతో రెండవ రోజు మహిళా మణులు షో కి భారీగా తరలివచ్చారు. ఓ ప్రియా జ్యువెలర్స్ వాళ్లు ఖమ్మంలో మూడు రోజులు పాటు ఏర్పాటుచేసిన షోకు మొదటి రెండవ రోజూ విశేష స్పందన లభించింది.







# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా



ఏడో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా....

ఇంటింటికి కృష్ణ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు....

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రాధాన్యత...

నాయకురాలుగా కాదు సేవకురాలుగా సేవలందిస్తా...

ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్.ఫిబ్రవరి 08. ప్రభాత సూర్య :** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 7 వ వార్డును నాయకురాలిగా కాకుండా ఒక సేవకురాలుగా ప్రజల సహాయ సహకారాలతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఏడవ వార్డు కౌన్సిలర్ గా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డును అభివృద్ధి చేసినట్లు,ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తాను గెలిచిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని అన్నారు. అలాగే శ్రీకృష్ణ నగర్ ఏరియాలో ప్రత్యేక శ్రద్ధ వహించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు సీసీ రోడ్లు ఏర్పాటు చేయిస్తానన్నారు. ఏడవ వార్డు పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.గెలిచిన వెంటనే సుందరయ్య కాలనీలో కొత్త వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయిస్తామన్నారు.అలాగే సుందరయ్య కాలనీ వినాయక మండపం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, సి.ఎస్.ఆర్ ఫండ్స్ తో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వినాయక నగర్ కాలనీకి ప్రధాన రోడ్డును పునరుద్ధరిస్తామన్నారు. వృద్ధులు పెన్షన్ కొరకు ఎనిమిదో వార్డుకు వెళ్లకుండా ఏడవ వార్డులోనే రెండు ప్రాంతాలను గుర్తించి అక్కడే వృద్ధాప్య పింఛన్లు అందే విధంగా చేస్తామన్నారు. దానితోపాటు సర్వీస్ రోడ్ల వెంట పారిశుద్ధ్య నిర్వహణ,వీధిలైట్ల పర్యవేక్షణ చేపడతామన్నారు.టిడిపి ఆఫీస్ నుండి సుందరయ్య కాలనీ రోడ్డు నెంబర్ 14 వరకు సీసీ రోడ్డు చిన్నగా,గతులుగా ఉన్నందున దాని స్థానంలో 18 ఫీట్ల వెడల్పుతో కొత్త సిసి రోడ్డు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఓపెన్ డ్రైనేజీ స్థానంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. ఏడవ వార్డు పరిధిలో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా ఇంటింటికి కృష్ణ వాటర్ వచ్చే విధంగా ఎమ్మెల్యే సహకారంతో కృష్ణ వాటర్ లైన్ ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. వినాయక నగర్ కాలనీకి ప్రధాన రోడ్డు పునరుద్ధరిస్తామన్నారు. అంతేకాకుండా వినాయక నగర్ బాలాజీ వెంచర్ లో ప్లాట్ల పర్మిషన్ కొరకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో చర్చించి సమస్యను పరిష్కరించి పర్మిషన్ వచ్చేలా చేసి కాలనీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రతినెలకు ఒకసారి కాలనీవాసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాలనీ సమస్యలను ప్రజల సమక్షంలోనే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఏడవ వార్డులో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి ఏ చిన్న సమస్య వచ్చిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని తెలిపారు. ఏడవార్డు కాలనీ అభివృద్ధికై ప్రజలందరి సహకారంతో మరింతగా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడానికి తనకు అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎంపి రఘువీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ ఇంటింటి ప్రచారం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:-( ప్రభాత సూర్య ):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సలీంగెలుపు కోసం ఆదివారం నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారు వివరించారు. 39వ వార్డులో సలీంని భారీ మెజారిటీ తో గెలిపించాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 23, 19, 46, 47, 18, 37, 36, 22, 25, 2, 3 వార్డులలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకరనాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలసి వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో పేదలకు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వాంగా పేద ప్రజలకు అండగా నిలబడుతుందన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అభివృద్ధికి ఓటు వేయండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో నల్గొండ డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య పగిడి రామలింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 08( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన అలిసేరి జంగయ్య –లక్ష్మి దంపతుల కుమార్తె ఉజ్వల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో పట్టువస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ఉజ్వల ని ఆశీర్వదించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి, గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, మహమ్మద్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన:ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య నరసాపూర్ జనవరి08:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మధుర లో గ్రామపంచాయతీ భవనం,మరియు మహిళా శక్తి భవనం,ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మాధవి నవీన్ గౌడ్,ఉప సర్పంచి వార్డు సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా గ్రామపెద్దలు మహిళా సామాక్య సీసీ గ్రామ మహిళలు, హత్నూర మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,నరసింహ రెడ్డి,మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు,మాజీ జడ్పీ టీసీ పొట్ల చెరువు ఆంజనేయులు,వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వంద కోట్ల భూమిని కాపాడిన హైడ్రా.. ఎక్కడంటే!

అమీన్ పూర్ లోని చక్రపురి లేఔట్ లో అక్రమాలు

రోడ్లు, పార్కు స్థలాల ఆక్రమణ.. బుల్డోజర్లతో హైడ్రా తొలగింపు

స్థానికుల ఫిర్యాదుతో చర్యలు

హైదరాబాద్ లోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా అధికారులు తాజాగా వంద కోట్ల విలువైన నాలుగు ఎకరాల స్థలాన్ని కాపాడారు. ఆక్రమణలు కూల్చివేసి కబ్జాదారుల చెర నుంచి విలువైన భూమిని విడిపించారు. అమీన్ పూర్ లోని చక్రపురి లేఔట్ లో రోడ్లు, పార్కు స్థలం కబ్జాకు గురైందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. ఈరోజు ఉదయం బుల్డోజర్లతో అమీన్ పూర్ చేరుకున్న అధికారులు.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కూల్చివేశారు.పోలీస్ సిబ్బంది బందోబస్తుతో రెవెన్యూ అధికారుల సమక్షంలో హైడ్రా అధికారులు మొత్తం 15 జేసీబీలతో ఆక్రమణలు తొలగించారు. దీంతో పాటు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా దూలపల్లి విలేజ్‌లోని సుమారుకుంటలో, నాగారం రామకృష్ణ నగర్ కాలనీలోని శివాలయానికి చెందిన 1,365 గజాల స్థలాన్ని, యూసుఫ్గూడలో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా కాపాడింది.

## సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి

- కలకలం... వరుసగా పశువులపై దాడులు!
- సిద్దిపేట జిల్లాలో పశువులపై పులి దాడులు
- తాజాగా ఐదు దూడలను చంపివేయడంతో భయాందోళనలు
- పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మర యత్నాలు
- పొలాలకు ఒంటరిగా వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరిక
- ఈ పులి మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు అధికారుల అనుమానం



తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో ఓ పెద్దపులి సృష్టిస్తున్న భయాందోళనలు కొనసాగుతున్నాయి. వరుసగా పశువులపై దాడి చేస్తూ వాటిని చంపుతుండటంతో స్థానిక గ్రామాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. తాజాగా కొహెడ మండలం ఆరెపల్లి గ్రామంలో పులి సంచరించినట్లు కొంతమంది రైతులు చెప్పడంతో గ్రామస్థులు భయంతో వణికిపోతున్నారు. సమీపంలోని చంద్రానాయక్ తండా వద్ద మాలోత్ రమేష్ అనే రైతుకు చెందిన ఐదు దూడలను పులి చంపేసింది. స్థానికుల సమాచారంతో అటవీ, పోలీస్ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పులి పాదముద్రలను సేకరించారు. పులి సంచరిస్తున్న ప్రదేశాల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. రైతులు తమ పశువులను పొలాల్లో కాకుండా ఇళ్ల వద్దే సురక్షితంగా కట్టేసుకోవాలని సూచించారు. అలాగే, పొలాలకు ఒంటరిగా వెళ్లవద్దని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ పులి గతంలో జిల్లాలోని ఘనపూర్, అక్కెనపల్లి, బస్వాపురం గ్రామాల్లోనూ పశువులపై దాడి చేసి చంపేసింది. శనివారం జనగామ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో పశువులను చంపిన తర్వాతే ఇది సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించి ఉంటుందని అధికారులు తెలిపారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి ఈ పులి తెలంగాణలోకి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండో ఘటన. ఫిబ్రవరి 6న ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలో సంచరించిన ఓ పులిని అటవీ అధికారులు విజయవంతంగా పట్టుకున్న విషయం తెలిసిందే.

## మేడిపల్లిలో విషాదం: ప్రియురాలితో వీడియో కాల్‌లో మాట్లాడుతూ బాలుడి బలవన్మరణం

- ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్న బాలుడు
- విషయాన్ని అతడి స్నేహితులకు తెలియజేసిన అమ్మాయి
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థి
- తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రియురాలితో వీడియో కాల్ మాట్లాడుతూ 17 ఏళ్ల బాలుడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం బోడుప్పల్ అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో నివసించే ఓ ప్రైవేటు ఉద్యోగి కుమారుడు స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో చదువుతున్నాడు. ప్రస్తుతం మేడిపల్లిలోని ఓ కార్ల షోరూమ్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్ తీసుకుంటున్నాడు.ఈ నెల 5వ తేదీ రాత్రి బాలుడి తల్లిదండ్రులు షాపింగ్ కోసం బయటకు వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న అతడు, తాను ప్రేమించిన అమ్మాయికి వీడియో కాల్ చేశాడు. ఆమెతో మాట్లాడుతూనే చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. ఈ ఘటనతో ఆందోళనకు గురైన ఆ యువతి వెంటనే అతడి స్నేహితులకు సమాచారం అందించింది.స్నేహితులు హుటాహుటిన బాలుడి ఇంటికి చేరుకుని, అప్పటికే ఉరి వేసుకుని ఉన్న అతడిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

**తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం.**



# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్యకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగిపోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు

లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు.

**తెలంగాణ రాష్ట్రంలో ఒక విచిత్రమైన రాజకీయ పరిస్థితి నెలకొంది. వాస్తవానికి అధికారపక్షం వర్సెస్ ప్రతిపక్షం అన్నట్టుగా రాజకీయాలు సాగుతాయి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో స్వపక్షంలోనే విపక్షం ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దీనికి తోడు నేతలు ఎవరికి వారుగా మీడియాకు లీకులు ఇస్తున్న నేపథ్యంలో.. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలపాటు అధికారంలో భారత రాష్ట్ర సమితి ఉంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.**



# అంతకంతకు పెరుగుతున్న గ్యాప్

సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది. అందువల్ల నేతలు ఎవరికి వారు అన్నట్టుగా మాట్లాడుతుంటారు. హై కమాండ్ కూడా ఈ తరహా నేతల విషయంలో చూసీచూడనట్టు వ్యవహరిస్తూ ఉంటుంది. చర్యలు తీసుకునే విషయంలో కాస్త వెనకా ముందు ఆలోచిస్తూ ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ అలా చేయడం వల్లే పరిస్థితి ఇప్పుడు ఇక్కడ దాకా వచ్చింది.రేవంత్ రెడ్డి మధ్య, మిగతా మంత్రుల మధ్య గ్యాప్ ఉందని ప్రచారం జరుగుతుంది. అంతకుముందు కొండ సురేఖ, ఇటీవల కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క.. వంటి మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ వచ్చిందని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా గులాబీ పార్టీ మీడియా, సోషల్ మీడియా ఈ వ్యవహారాలను విపరీతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇవి ఎంతవరకు వెళ్లాయంటే.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా భట్టి పావులు కదుపుతున్నారనే ప్రచారం దాకా చేరుకున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన నేతలు వినోదం చూస్తుండడంతో.. ఇదంతా నిజమేనని చాలామంది వ్యాఖ్యానిస్తున్నారు.వాస్తవానికి ఇటీవల నైనీ కోల్ వ్యవహారం తెరపైకి వచ్చిన తర్వాత అందరి దృష్టి భట్టివిక్రమార్క మీద కేంద్రీకృతమైంది. దీనికి ప్రధాన కారణం ఆంధ్రజ్యోతి పత్రిక అధిపతి వేమూరి రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు. రాధాకృష్ణ ఆ స్థాయిలో రాయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి తోడు భట్టి విక్రమార్కతో కలిసి ఎన్టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి వ్యాపార సాగిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపించాయి. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి వల్ల జరుగుతున్నాయని గులాబీ పార్టీ మీడియా ఆరోపించడం మొదలుపెట్టింది. దీంతో తెరపైకి భట్టి రావాల్సి వచ్చింది. కాకపోతే ఆయన స్వీట్ వార్నింగ్ స్థాయిలో మాట్లాడుకుంటూ వెళ్లిపోయారు. వాస్తవానికి ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలు.. మీడియా రాస్తున్న కథనాలు ఘాటుగా ఉంటే.. వాటికి కాంగ్రెస్ నేతలు ఇస్తున్న బదులు మామూలుగా ఉంటున్నది. అందువల్లే జనాలలో, సమాజంలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు మౌనాన్ని ఆశ్రయించడం అనేక అనుమానాలకు కారణమవుతోంది. ఇటీవల భట్టి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రికి తనకు మధ్య సానుకూల వాతావరణం ఉంది అన్నట్టుగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి కూడా వివిధ వేదికలలో మంత్రులకు అనుకూలంగా మాట్లాడారు. తమ ప్రభుత్వంపై ఏవైనా వ్యతిరేక కథనాలు రాయాలి అనుకుంటే తన వివరణ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఇటీవల వ్యాఖ్యానించడం కొసమెరుపు. ఏది ఏమైనప్పటికీ మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ ఉందని గులాబీ పార్టీ మీడియా, గులాబీ నాయకులు అంటుంటే.. అదంతా ఉట్టి ప్రచారమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టి పారేస్తున్నారు. కానీ ఈ గ్యాప్ లో మిగతా వారికి కావాల్సిన వినోదం.. అంతకుమించి అనే స్థాయిలో మసాలా లభిస్తోంది.

**సీక్రెట్ కాదు.. అఫిషియల్**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రుల భేటీపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. లోక్ భవన్ నుంచి అందరి ముందే తామంతా ఒకే కారులో వెళ్లామని, అలా బహిరంగంగా వెళ్లినప్పుడు అది రహస్య భేటీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల భేటీకి రాజకీయ రంగులు పులుముతూ విష ప్రచారం చేయడం సరికాదని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పార్టీ వ్యూహాలపై చర్చించడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత అని, దీనిపై చర్చించుకోవడాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనలో సమన్వయం కోసమే తాము సమావేశమయ్యామని, క్యాబినెట్ అనేది ఒక యూనిట్ లాంటిదని మంత్రి వివరించారు. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడటం సీనియర్ మంత్రులుగా తమ బాధ్యత అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన చర్చలన్నీ కేవలం ప్రభుత్వం మరియు పార్టీ సమష్టి బాధ్యతలో భాగమేనని, ఇందులో దాపరికాలు ఏమీ లేవని ఆయన తేల్చి చెప్పారు. నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని, అయితే కేవలం ఊహాజనిత కథనాలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని శ్రీధర్ బాబు హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అడ్డుకోకుండా, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్టం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత



# విచారణలో కాలయాపనలు దేనికోసం ?

దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషులను శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భ్టటి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.